R. No. M. 3152.

12 పేజీలు అర్ధణా

ప్రతిగ్రామం పత్రికల్లో నిండాలె. ప్రతిఒక్కరు చదువు కోవాలె, ఆనాడు—

# జమీన్ రైతు

లోకానికి అన్నంపెట్టేది నేను-

పండీలేక సులమల మాడీ చచ్చేది నేను- —రైతు.

సంవత్సర చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే—

| సంపుటము 8 | శుక్రవారము 30-7-37 | సంచిక 31 |
| --- | --- | --- |

## మద్రాసు ఎస్టేట్సు ల్యాండు ఆక్టు రద్దుకావలెను.

### గవర్నమెంటు రైతుల కుండు సౌకర్యములు జమీన్‌దారీ రైతుల కుండవలెను.

వి. రామదాసు పంతులుగారు.

25 తేది జరిగిన కంగుంది జమీందారీరైతుల మహాసభకధ్యక్షతవహించిన శ్రీయుత వేమవరపు రామదాసుపంతులుగారు తమ ఉపన్యాసమునందిటు లచెప్పిరి:—

రైతువారీ పట్టాదారుల ఆర్థికపరిస్థితులకంటె జమీందారీ రైతుల ఆర్థికపరిస్థితులు మరింత అన్యాయముగ నున్నవని అందరు గుర్తించుచున్నారు. జమీందారీ గ్రామములలో వ్యవసాయము రైతులకు కేవలము నిరుపయోగముగ కన్పించుచున్నది.

రైతువారీ ప్రదేశములలో రైతులకు శిస్తుల విషయములో గల సౌకర్యములను జమీన్‌దారీ రైతులు కోరుచున్నారు. ఇది అసమంజసము కాదు.

1908 సంవత్సరపు ఎస్టేటు ల్యాండు ఆక్టు వలన జమీన్‌రైతులకు కొంతవరకు స్వాతంత్ర్యము చేకూరినను, క్రమేణా చట్టము సక్రమపద్ధతులలో అమలు పెట్టబడియుండలేదు. అనాదినుండి అమలులోనున్న ఆచారములు పద్ధతులు కొన్నితొలగింపబడినవి. పశువులను పొలములలో మేపుకొను హక్కులు, ఎరువుకొరకు ఆకులు మున్నగువాటిని పోగుచేసికొను హక్కులు, కట్టెలు మొదలగు వస్తువులు తెచ్చుకొను హక్కులు మున్నగునవి తొలగింపబడినవి.

1908 లో చట్టము అమలులోనికి వచ్చినపుడు జమీందారులు ఒకరితో నొకరు పోటీచేసినట్లుగా పన్నులను హెచ్చుగ విధించిరి. కాలముగడచిన కొలది యీపన్నులు యిష్టమువచ్చినట్లు హెచ్చింపబడినవి.

పన్నులు అక్రమముగ నున్నవని బుజావుపరచుకొనుటకు రైతులు పెట్టి దస్తావేజులను కలిగియుండక పోవుటచేత బుజావుపరచుకొనుటకు కష్టమేర్పడెను.


పండినపంటలో సగమువరకు పన్ను చెల్లింపబడునట్లు యేర్పాటు చేయబడినవి. కొన్ని ప్రదేశములలో పన్ను సగము పంటకంటె హెచ్చుగకూడ నున్నది.

భూమిశిస్తులు వసూలుచేయుటలో రైత్వారీ రైతులకు జమీందారీరైతులకు ఒకేమాదిరి సౌకర్యము లొసగబడుటలేదు.

ఒకేమాదిరిగా పంటపండు ప్రదేశములో జమీందారీరైతు, ప్రక్కనున్న గవర్నమెంటు రైతు కంటె రెండురెట్లుకూడ పన్ను చెల్లించుచున్నారు.

పల్లపుపంట క్రిందనున్న భూములకు నీటిసప్లయి బాగుగ ఉండకపోయినను సాగుచేయబడిన భూమి అంతటికిని శిస్తువిధింపబడుచున్నది. శిస్తులుకూడ రాగాలనప్పుడు అట్టిభూమిని కలిగియుండుటయే లేదు.

ప్రభుత్వమువారి భూమి శిస్తులవిధానం సవరింపబడినను యెస్టేటు ల్యాండాక్టు అములులో నున్నంతకాలము గవర్నమెంటు రైతులకు కలిగిన సదుపాయములు జమీన్‌రైతులకు కలుగుటకు ఆస్కారములేదు. అందువలన ప్రస్తుతమఅములులో వున్న మద్రాసు యెస్టేట్సు ల్యాండాక్టు పూర్తిగా రద్దుచేయబడవలసియున్నది. 1918 నుండియు లాండుఆక్టు సవరింపబడుటకు ప్రయత్నములు జరుగుచున్నను రైతుల కనుకూలమగు ఏర్పాట్లు యేమియు జరిగియుండలేదు.




[కాంగ్రెసు విశ్వరూపసందర్శనం జూచి జస్టీసుమాత నిర్ఘాంతపోవుట.]

"కలయో? కాంగ్రెసు మాయయో? ప్రజల సంకల్పార్థమో? సత్యమో? తెలియన్నేరనో? బుద్ధిమాంద్యమొ? తమోద్రేకంబో యేమో? పర స్థలమో? కాంగ్రెసదెంత? యీసతి ముఖస్థంబైన బ్రంహ్మాండ మ జ్వాలనం బొందుటకేమిహేతువో? మహాశ్చర్యంబు చింతింపగన్‌"

అట్టిబాకీలను తిరిగి జమీందారులవద్దనుండి వసూలు చేసుకొనుటకు కలెక్టరుకు అధికారముండవలెను.

శిస్తులు బకాయి యేర్పడినతో రైతు ఆస్తిని వేలముచేయించి సొమ్మును రాబట్టుకొనుటకు జమీందారులకు అధికారమివ్వబడుట కేవలము అక్రమము.

సెటిల్‌మెంటు సమయములు హెచ్చునపుడు జమీందారులు రైతుల శిస్తులను పెంచుట అక్రమము.

ఎస్టేటు ల్యాండాక్టువలన జమీందారులకు, రైతులకు కోర్టువ్యవహారములు అధికమగుచున్నవి.

రెవిన్యూబోర్డు సభ్యులు యింటివల సమావేశమై భూమిశిస్తుల పెంపుదలనుగూర్చి విచారణసల్పిరి. శిస్తుపెంపుదలకు భూమిశిస్తులను జమీందారులు పెంచవచ్చునని ఒకరు సూచింపగా రెవిన్యూ సభ్యులు దానిని స్వీకరించలేదు. రూపాయి ఒకటికి అరు అణాలకంటే శిస్తులు పెంచబడకూడదని రెవిన్యూబోర్డు సభ్యులు పరిమితి యేర్పాటు చేసియుండిరి. 1908 సం॥ వరకు అమలులోనున్న శిస్తులే యెక్కువగా నున్నప్పుడు అవి యింకను పెంచవలెనుట కేవలము అక్రమము.

జమీందారీలలో అన్నిభూములు ఒకేవిధముగ సర్వేచేయబడియుండలేదు. శిస్తులు కూడ అనేకపద్ధతులనుబట్టి విధింపబడియున్నవి.

భూమిసరిగా సర్వేచేయబడినప్పుడు విస్తీర్ణమునకు వెల పూర్వపుకొలతలకంటే తగ్గినను శిస్తుమాత్రం తగ్గింపబడలేదనియే తెలియుచున్నది.

జమీందారీ రైతుల శిస్తుల వసూలు విషయమై కోర్టువారు రొసగు తీర్పులు కూడ ఎక్కువ కేసులకు కారణములగుచున్నవి. కోర్టుఖర్చులు మరింతగా హెచ్చుచున్నవి.

భూమితనఖాబ్యాంకులు, సహకారసంస్థల సౌకర్యములు జమీన్‌రైతులకు యిచ్చుటకు వీలులేదు. ఋణములను తీర్చుకల శాసనాలు గవర్నమెంటు రైతులకంటె జమీందారీరైతులకు తక్కువ చేయుచుండుటే యిందుకు కారణము.

గవర్నమెంటు రైతుల శిస్తులను రు 75 లక్షల వరకు తగ్గించుటకు తాత్కాలిక మంత్రులు యేర్పాటుచేసినను అట్టిసదుపాయము జమీన్‌రైతులకు వర్తింపచుటకు వీలులేకున్నది.

1934 లో భూమి ఒప్పగింతచేయుటకున్న నీటిహాయదల సౌకర్యములు కలుగుటకున్న గావింపబడిన సవరణలు కేవలము నిరుపయోగముగ కన్పించుచున్నవి. జమీందారు కాలువల మరమ్మతు చేయించకపోయినచో ప్రభుత్వంవారు పెట్టుబడి పెట్టి కాలువలను మరమ్మతుచేయించి

ఏదిఎట్లున్నను, రైతులయొక్కయు జమీందారులయొక్కయు, హక్కులు స్థిరపరచవలెనెయున్నవి. కోర్టువ్యవహారపుఖర్చులకు అవకాశముండకూడదు. శిస్తులు పెంచబడవని రైతులకు అభయమియ్యబడవలసియున్నది.

—




జెకోస్లోవేకియాలో మేరీకెల్గో అను పొంచె ర్యలిత ఒకనికి దక్కిచ్చి అంతర్గతమ చంపించెనని కోర్టులో విచారణచేయబడి నేరము రుజువుకాద చేయుబడెను. జూరీలందరును నేరము ఋజువైనట్లు ఒప్పుకొనినను, చక్కనిముక్కుయగు యీమెపై మరణదండన విధింపుటకు మనసొప్పక నిరాకరించిరి. సదరు యాకట్టీర స్త్రీపాంతరతకు విధింపుటకు మనసొప్పక నిరాకరించిరి. స్త్రీ యొక్క సౌందర్యమునకు ముగ్ధులై కోర్టును తిరస్కరించిన నేరమునకిప్పుడు యీ జూరీలు ఎనిమిదిమంది మైనను కేసు పెట్టబడినది.

* * *

అమెరికా దేశపు రైళ్లలో సంవత్సరానికి 40 లక్షలమంది టిక్కెట్టులేని ప్రయాణీకులున్నారట.

* * *

కెనాడాదేశంలో ఉత్తరభాగమున హడ్సన్ బే దగ్గర స్త్రీలు అధికంగా వుంటే ఆ దేశాల్లో పురుషుడు అనేకమందిని వివాహమాడును. స్త్రీలు తక్కువగానుండి పురుషులు అధికంగావుంటే ప్రదేశాల్లో ఒక స్త్రీని ఇద్దరు ముగ్గురు వివాహమాడెదరు. అందరుకలసి ఒకేగుడారంలో వుండెదరు. వీరిసిద్ధాంతం ఏమిటంటే ప్రతిస్త్రీకి భర్త వుండాలని, ప్రతిపురుషునికి భార్యవుండాలని.

* * *

చైనాదేశంలో ఒక జిల్లాలో ఒకే కాలంలో యిద్దరు స్త్రీలకు నలుగురేసి బిడ్డలు జనించిరి. ఒక ఆమెకుపుట్టిన బిడ్డలు నల్గురు ఆడవారు. రెండవ ఆమెకు ముగ్గురు మొగవారు, ఒక ఆడబిడ్డ.

* * *

లండనులో పక్షులను ప్రచారకులుగా చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ప్రథమంలో ప్యారాకీట్స్ అనే పక్షులను తర్ఫీయతు చేయుచున్నారు.

* * *

జపానుదేశంలో నిరుద్యోగియగు పట్టభద్రుడొకడు తనవిద్య నిరుపయోగమైందికాబట్టి తన విద్యాభ్యాసానికి 7 యేండ్లకు ఖర్చయిన రు 10000 యూనివర్సిటీవారు వాపసు యివ్వాలని వ్రాసుకొనెను.

* * *

లాహోరుదగ్గర రామక్రిహికొండలలో ఒక మహమ్మదీయుడు చనిపోయిన తన సోదరుని సమాధిచేసిన గోతిలో పొరపాటున డబ్బుసంచిని విడిచెను. మౌల్వీ మూడుదినములవరకును సమాధి తెరవకూడదని చెప్పినను వినక ఆమహమ్మదీయుడు సమాధిని త్రవ్వి డబ్బుసంచి తీసుకొనెను. మరల సమాధినికప్పివేయుటలో అతనిచేయి శవముయొక్క శిరమునకు తగులుటచే ఎలక్ట్రిక్ షాకు తగిలినట్లు పడిపోయి స్మృతి తప్పిపోయెను. తరువాత అతనికి తెలివిమాత్రము వచ్చినదిగాని మాటలాడు శక్తిపోయి మూగవాడయినాడు.

* * *

కేప్‌టవునుదగ్గర వార్సెస్టరులో వర్తకుడగు డి. హెచ్. వాన్ ఈడెనుకి, అతని తమ్ముడు తూర్పులండనునుండి 1918 మార్చి 11 తేదీనపంపిన పోస్టుకార్డు 1937 జూన్ 12 వ తేదీన చేరినది. ఆకార్డుమీద లండనుముద్ర కేప్ టౌన్ ముద్ర తప్ప యితర ముద్రలు లేవు.

---

# జపానులో వ్యభిచారకంపెనీలు.

పాశ్చాత్యదేశాలలో వున్నట్లే జపానులో కూడా స్త్రీలను తీసికొని వచ్చి వారి శరీరములను బాడుగకు యిచ్చి ధనం ఆర్జించే పెద్ద పెద్ద కంపెనీలు ఉన్నవి. ధనవంతులు యీవ్యాపారములో యెక్కువ మొత్తములను పెట్టుబడిగ పెట్టి ఒక సక్రమమైన వ్యాపారముగా సాగిస్తూ లక్షలు ఆర్జిస్తూవున్నారు.

జపానులో ఆర్థికమాంద్యము యేర్పడి ఒక చేతినుంచి యింకొక చేతికి డబ్బు మారుతూరావడము చాల తగ్గిపోయిన సమయములలో తమ బాలికలను తాకట్టుపెట్టేవారుకూడా యీ దేశంలో కొంతమంది వున్నారు. కేవలం ఆరేళ్లు యింకా తక్కువవయసు బాలికలను కూడా తాకట్టుపెట్టబడుతూ వున్నారు. ఇంత చిన్నతనం నుంచే ఆ బాలికలు సహజముగా వృత్తిలో వున్న వ్యభిచారిణులవద్ద శిక్షణ పొందుతూవుంటారు. ప్రాప్తవయస్సు వచ్చి వృత్తి ఆరంభించేసేవేళకు ఆ వృత్తికి సంబంధించిన విషయజ్ఞానం అంతా పూర్తిగా అలవాటైవుంటుంది. అప్పటికి వ్యభిచార మందిరములకు వచ్చే విలాసపురుషుల మనోప్రవృత్తికి అనుకూలమైనట్లుగా వాళ్లను పూర్ణంగా తృప్తిపరచే విధానము ఆ సంబంధమైన గుట్టుమట్టులను వాళ్ళు బాగా తెలిసికొన్నవాళ్లవుతున్నారు. ఈగుట్టును తెలిసికొనకపోతే ఆ వృత్తియే సరిగా సాగదు. ఎందుచేతనంటే జపానులోని పురుషులలో ముప్పాతిక మూడువంతుల మంది యిటువంటి గృహాలకు అలవాటుపడినవారే; వాళ్ళను తృప్తిపరచడము ముఖ్యం.

## వ్యభిచారిణుల ఆదాయంలో పోలీసులకు పాలు

జపాన్‌లోని యీ "విలాసయువతుల"కు "జూరో" లేక "ఓయిరాన్" అనే పేరు. వీళ్లకూ వీళ్ల యజమానులకు జరిగిన ఒప్పందము రీత్యా యీ యువతులు కారణము లేనిదే ఒక రోజూ పని చేయకుండా వట్టికే వుండకూడదు. వారానికి ఒకమారు శరీరపరీక్షకు అంగీకరించాలి.

ఈదేశపు పోలీసువారికికూడా యీ వ్యభిచారిణుల కష్టార్జితములో ఒకభాగం చేరుతుంది. అనేక యేండ్లనుంచే వ్యభిచారిణుల సంపాదనలో పోలీసులకు పాలు వుంది, వ్యభిచార గృహాదాయములో 100 కి 10 వంతున నగరరక్షకులకు చేరవలసి వుంది. ఇది వ్యభిచారిణుల యజమానుల వద్దనుంచి వచ్చే మామూలు.

దీనికితోడు యీ అవినీతిగృహములకు వెళ్ళే వాళ్లనుంచి కూడా పోలీసులకు లాభం ఉంది. ఆయిళ్లకు వెళ్ళేవాళ్ళంతా తలా యింత వంతున పోలీసులకు యీయవలెయాలి.

ఆ తరువాత వ్యభిచారిణులు వీళ్లనుపహా ఆదాయంలో యింతకు యింత అని పోలీసులకు యివ్వ వలసి వుంటుంది.

ఈ విధంగా బాలికల ఆదాయంలో అనేక విధములుగా తగ్గిపోవడమువల్ల చివరకు ఆ అవినీతి గృహాయజమానులతో ఖరారుచేసి కొన్న అద్దెడబ్బులే సరిగా మిగలకుండా పోతూవుంటవి.

## ఆమె ఆదాయం యేమౌతూ వుంది?

వచ్చినదానిలో 100 కి 50 వంతున గృహయజమానికి. 100 కి 15 వంతున తలిదండ్రులు యిదివరకు చేసిన అప్పు తీర్చడానికి. యింక స్నానాలకు, గుడ్డ గుడికెలకు, భోజనపదుపాయములకు వైద్యులకు, దానికి, దీనికి— అంతా ఖర్చయి పాపం ఆ యభాగినులకు మిగిలేది బహు స్వల్పం.

ఇంతటి దురవస్థకు లోనైన లక్షలకొలది జపాను బాలికలు పైకి నవ్వుముఖాలతో కనబడుతూ వున్నా మనస్సులో అపారదుఃఖాన్ని అనుభవిస్తూ జీవితాన్ని యీడుస్తూవుంటారు.

ప్రజాబంధు.

---





అమృత

రక్తానికి - బలానికి

కేసరికుటీరం - మద్రాసు.



గ్యారంటీ గ్యారంటీ

సంగీత పాఠకులు

డ్రామా యాక్టర్లు సేవింపదగిన

గంధర్వ కిన్నర

స్వరామృతం.

గానకళ సభివృద్ధికి తెచ్చుటయందీ మందు అమృతతుల్యం, ఆశిత కల్పతరువు. మృదుమధుర స్వరగాత్రసంధాయిని బొంగురుగొంతుక కలవారి పాలిటి కల్పకమై ఆత్యాశ్చర్యమగు కోకిలస్వరమును సృష్టించుటయందు దీనికిదియేసాటి. వేయేల ఇదివాడిచూచి ధన్యులుగండు. గుణము లేదని ఋజువుపరచిన డబ్బు వాపసు చేయబడును. 15 దినములకు సరిపడు డబ్బా 1-కి రు 2—0—0.

(పోస్టేజి ప్రత్యేకం)

శ్రీవాణి అండ్ కో, అల్లీపురం,

వాల్టేరు ఆర్. యస్.



# ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)

మచిలీపట్టణము.

## క్లెయిము పరిష్కార ప్రశంస

ఆంధ్ర ఇన్స్యూరెన్సు కంపెనీ కార్యదర్శిగారికి

అయ్యా,

పటా నెం॥ 6718 రు.

పై పట్టాదారున్నూ, నాభర్తగారున్నూ అయిన కీ॥ శే కాశే వెంకటసుబ్బారావుగారి తాలూకు క్లెయిమును తమ కంపెనీవారు అతి శీఘ్రకాలములో పరిష్కరించి, సదరు పట్టామొత్తము రూ 1036 -లను (బోనసుతోసహా) ఒంగోలు ఆంధ్రబ్యాంకి బ్రాంచిపై పంపినచెక్కు తమ చీఫ్ ఏజంటు శ్రీ చెరువు వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారి ద్వారా నాకుముట్టినదని తెలుపుటకెంతయు సంతసించుచున్నాను. త్వరితముగను, ఎట్టియిబ్బందియు లేకుండను, యీ క్లెయిమును తాము పరిష్కరించినందుల కెంతయు కృతజ్ఞురాలను.

పట్టాదారుల కిట్టి సేవచేయుచున్న మన ఆంధ్ర భీమాకంపెనీ దినదినాభివృద్ధి యగుగాక !

చిత్తగించవలెను,

కాశే కామమ్మ.

ఒంగోలు
21—1—1937

# బెంగాల్ రైతుల బాధలు.

—:0:—

## మూడుపంటలు పండించినా పొట్టనిండదు

—x—

పెద్దలు పస్తుండినా పిల్లలను బడికి పంపుతారు.

సంవత్సరానికి 300 రోజులు మొలలోతునీటిలో పనిచేయాలి.

" కిసాన్‌వాలా "

రైతులు ఎక్కడ ఉన్నప్పటికీ వారు పడే బాధలు ఒకేలాగున ఉంటవి. ఏమూల సుఖపడే కర్షకుడు కన్పించడు. అహర్నిశలు కష్టపడవలసిందే. తుదకు కూటికికూడా కఱవై కుమిలిపోవలసిందే.

ఆంధ్రరైతుల అవస్థలు మనకందరకూ తెలిసినవే. వారు సంవత్సరము పొడుగునా ఏవిధముగు జీవితమును గడుపుదురో అందరూ ఎరుగుదురు. వీరు పడే అవస్థలు అన్నీ ఇంచుమించుగ ఒకేలాగున ఉంటవి. వాటిని తొలగించుకొనుటకుగాను మనరాష్ట్ర రైతులందరును సంఘములగ ఏర్పరచుకొని ఎంతోకాలమునుండి కృషి చేయుచున్నారు. వారికృషి ఫలితముగనే రెండు సంవత్సరముల క్రితము అఖిలభారత కిసాన్‌సభ ఏర్పడినది.

రైతుల సంఘముల ఉపయోగమును సామాన్యగా తెలుసుకొనలేదనియే చెప్పవలసియున్నది. వారిలోని స్వార్థము పూర్తిగా నశించినప్పుడేగాని వారికి మోక్షము రాజాలదు. వీటన్నింటికీ ముఖ్యముగా తమ్ముగురించి పూర్తిగా తెలుసుకోవలయును. వివిధప్రాంతములందలి పరిస్థితులన్నింటిని పూర్తిగా తెలుసుకొనిననేగాని ఈ సంఘములలో చేరుటకును, భారతదేశములందలి రైతులందరును ఏకమగుటకును వీలుండదు.

ఈవ్యాసమునందు వంగరాష్ట్రము నందలి రైతుల ఇబ్బందులు, వారి దైనికజీవితవిధానమును వివరింతును. మరొకవ్యాసమునందు బీహార్, పంజాబ్ మున్నగు ఇతరరాష్ట్రముల రైతులగూర్చి వ్రాసెదను.

సంవత్సరంలో దాదాపు ఆరుమాసములు పనిపాటులులేక సోమరులవలె జీవితముల గడుపుచుందురు వంగరాష్ట్రపు రైతులని దురభిప్రాయ మొకటి దేశమంతట వ్యాపించియున్నది. ఇది కేవలము పొరపాటు. బెంగాల్ రైతులందరు సంవత్సరమునకు ఏ 4, 5 మాసములు మాత్రమే పని చేయుదురని తలంచువారికి అచటి నిజపరిస్థితులు తెలియవనియే చెప్పవలయును.

తూర్పు బెంగాల్ నందలి రైతులనుభవించు కష్టములు ఇన్నని చెప్పవీలులేదు. ఒక్కొక రైతుకు రెండు మూడు ఎకరములకంటె హెచ్చు భూమి ఉండదు. ఆ భూమినుండి తన కుటుంబ పోషణకు సరిపడ పండించవలయునంటే ఎంత కష్టపడవలెనో పాఠకమహాశయులే ఊహించుకొనవచ్చును.

పశ్చిమ బెంగాల్‌నందు అందరూ కవులుదారులే. సర్వసాధారణముగా భూమి స్వంతదారులు ఎవ్వరుకూడా వ్యవసాయము చేయరు.

ఇక భీర్‌జిల్లాలో రైతుల అవస్థలు వర్ణనాతీతము. ఏరోజు వరదలువచ్చి పంటనంతను ముంచివేయునో భగవంతుడికే ఎరుక. సంవత్సరంలో మూడుమాసములు మాత్రమే కొంచెం ఉడుగుడు లేకుండా ఉంటుంది. ఆ మూడుమాసములలో ఊపిరిసలుపకుండా పనిచేసుకుంటేనే గాని వీలులేదు. మిగతా 9 మాసములు చేపలు పట్టుకోటంలో పనసరిపోతుంది. ఇంటిమట్టూ కూరగాయల్ని కాయిస్తారు కొద్దిగా.

* * *

కొన్నిచోట్ల రెండు మూడు పంటలు పండించుతూ ఉంటారు. వారికిమాత్రం ఏమీ తీరిక ఉండదు. మొదటిపంటకు ఫిబ్రవరి మార్చి మాసములలో దున్నుతారు. కనీసం ఆయిదారు సార్లు అయిననూ దున్నవలసివుంటుంది. తరువాత గడ్డలన్నిటినీ గొడ్డళ్లమాదిరి పనిముట్లు తీసుకొని చితక కొట్టాలి. కొంచెం చినుకులు పడంగానే జనం చేస్తారు. మొక్కలు మొల్చినతరువాత భూమిని మరల కదల్చి త్రవ్వుదురు. పనికిరాని మొక్కలు అవి అన్నీ తీసివేయుదురు.

అగస్టుమాసం వీరికి నిండాపని ఉండురోజులు. అప్పుడే విపరీతముగ వర్షములు కురియును గాన రైతులు తమ పంటలను ఇంటికి చేర్చుకొనేటందుకు ఎంతగనో కష్టపడాలి. ఆంధ్రదేశంలో మాదిరిగా పొలాలమీదనే నూర్పిడ్లు మహానూలు చేసుకొనుటకు వీలులేదు. ఇది చాల పెద్ద అవస్థ అక్కడివాళ్లకి.

* * *

జనపనార తయారు చేయటానికి నెలరోజుల పర్యంతం గుండెలోతు నీళ్లల్లో పనిచేయాలి వీరు.

తిండికి గింజలు మొదటి పంట. రెండవది జనపనార ఉత్పత్తి. ఈరెండు పూర్తి ఐన తరువాత మూడవపంట పండింతురు. అప్పుడుపొలాల మీద మోకాటిలోతు నీరు ఉంటుంది. అందులోనే నాటు వేయాలి. 10, 15 రోజులు పడుతుంది ఈనాట్లపని. ఏనాడు పూర్తవుతుందా అని ఎద్దులు రైతులు ఒకేరీతిగా చూస్తూవుంటవి.

ఈ పని పూర్తికాగానే జనపనార అమ్మకోటం ఎలాగా అన్న చిక్కులో పడతాడు రైతు.

మోపులు నెత్తినపెట్టుకొని గ్రామ గ్రామాలు తిరగాలి. ఈవిధంగా ఒకనెలరోజులు కాలం గడుస్తుంది. ఇంతలోనే మూడవపంట కోతకు వస్తుంది. నవంబరులో కోతపూర్తి అయినవెంటనే గోధుమ బార్లీ మొదలగువాటికి మరలనాట్లు అవి ఆలోచించుకోవాలి. భూమితడి ఆరిపోతే ఎన్నో అవస్థలు పడాలి.

సంవత్సరానికి రెండుపంటలే పండించేవారు, బంగాళాదుంపలను వేస్తారు. మిర్చి, పొగాకు కూడా పండింతురు. ఈ పంటలన్నింటికీ నీరు కపిలల్తో పోసుకోవాలసినదే.

* * *

ఉదయంమొదలు సాయంకాలం వరకు ఒక్కక్షణంకూడా తీరిక ఉండదు. గొడ్లకు మేత, ఇంటిదగ్గర అవసరాలు ఇంకెన్నో. వారానికి ఒక్కరోజు మాత్రం సామాగ్రి అవీ కొనుక్కొనేటందుకు సంతకుపోతారు. ఆరోజే కొంచెంతేలా హాగా గడుపుతారు.

ఉదయాన్నే లేచి పొలంవెళుతారు. 8, 9 గంటలకు ఇంటిదగ్గరనుంచి కొంచెం గంజిదియ్యం పంపుతారు. అది తిని మధ్యాహ్నం ఒంటిగంట వరకూ పనిచేస్తారు. అప్పుడు ఇంటికిపోయి కూరా, పప్పుతోతిని ఒకగంట సేపు పరుండి తిరిగి పోతారు. సాయంకాలం వరకూ పనిచేసి ఇంటికివచ్చి గొడ్లకు మేతవేసుకొని 9 గంటలకు నిద్రపోతారు.

కల్లు సారాయిమున్నగు త్రాగుడులేదు. అప్పుడప్పుడు కొంచెం గంజాయి వేస్తారు. బంధువులు వాళ్లను అప్పుడప్పుడు రావించి విందులు చేస్తూ ఉంటారు.

తనకు చదువు రాకపోయినా కుర్రాళ్లను మాత్రం పాఠశాలలకు పంపటం అలవాటు చేసుకున్నారు రైతులంతా. కాని కేవలం పొలంతో మాత్రం సంబంధం వదలుకొనరు. ఇది మన వంగరాష్ట్ర రైతుల జీవితవిధానం.

---

10 వ పేజి కొరవ.

ఇటువంటి పరిస్థితులలో విప్లవాలు రాకూడదు. ధైర్యంవహించాలి, సంఘాలు ఏర్పరచాలి. సంఘీభావమే బలము.

ప్రతీకారం మహాపాపం. మనం తప్పకతప్పక పోవాలి. సోదరులారా, విద్యార్థిసంఘాలు విద్యార్థులయొక్క ఆర్థిక, సాంఘిక, రాజకీయ, హక్కులను సాధించటానికి ఏర్పడాలి అనేమాట మరచిపోకూడదు.

వెంటనే మీస్కూళ్ళలో, కాలేజీలలో, విద్యార్థి సంఘాలేర్పరచండి. ఆగస్టు మొదటి వారములో గుంటూరులో జరుగబోవు ప్రథమ ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభకు తమ తమ సంఘములనుండి ప్రతినిధులను పంపగోరుచున్నాము.

ఆహ్వానసంఘము.
ఆంధ్రరాష్ట్ర విద్యార్థిసంఘం,
గుంటూరు.

---


## నెల్లూరు పర్మెనెంటు ఫండు, లిమిటెడ్.

యీఫండులో ఒక సంవత్సరము ఫర్మెనెంటు డిపాజిట్లు రు, 100/-లకు సంవత్సరం 1 కి రు. 4—0—0 లు వడ్డీ యిచ్చేషరతుపైన తీసుకొనెదరు. యితర వివరములు ఫండు ఆఫీసులో ఆఫీసువేళలలో తెలుసుకొనవచ్చును.

బి. ఆదిశేషయ్య,
సెక్రెటరి.



డాంగ్రేగారి
బాలామృతము సేవించిన బిడ్డలు
యిటుల ఆరోగ్యవంతులగుదురు

## డాంగ్రేగారి బాలామృతము ఏమి చేయును?

డాంగ్రేగారి బాలామృతము.

(1) బిడ్డలకు మంచి ఆరోగ్యం, పుష్టి కలిగించడంలో దీనికి మించినది లేదు.

డాంగ్రేగారి బాలామృతము.

(2) బిడ్డల బలహీనతను పోగొట్టును.

డాంగ్రేగారి బాలామృతము.

(3) బిడ్డల పండ్లను శుభ్రముగనుంచును.

ప్రొప్రయిటర్లు:
కె. టి. డాంగర్ అండ్ కంపెని,
బొంబాయి 4.

# జమీన్ రైతు


## కుల తత్త్వము

—జవహర్ లాల్ నెహ్రూ



మతము చెట్టుచున్నదని కులతత్త్వవాదులు గోల పెట్టెదరు. కాని వెనుకవారు జాతీయ విరుద్ధమగు రాజకీయ ప్రచారము తలపెట్టుచున్నారు. కులతత్త్వము మీద ఆధారపడియుండు హిందూ సంస్థగాని మహ్లిము సంస్థలుగాని రాజకీయార్థిక సమస్యలు వచ్చినపుడు జాతియతా ప్రతికూలముగానే వ్యవహరింతురు. ఈ ప్రతికూల భావమును వారు మతము ముసుగున దాచజాలెదరు.

కాంగ్రెస్ ఆదర్శము సంపూర్ణస్వాతంత్ర్యము. కులతత్త్వ సంస్థలు ఇంతకంటే తక్కువగు దేనికో పోవుచున్నవి. కాంగ్రెసు రైతుజనుల కోసము పాటుపడును. ప్రస్తుతమున్న భూమి జిరాయితీ హక్కులు పోవలెనని తలంచును. కులతత్త్వసంస్థలకు రైతులతో నిమిత్తములేదు. వారిలో కొంతమందికి ఉద్యోగములు, శాసనసభలలో పదవులు అట్టివి కావలెను.

[illegible] ట్టదలచువారు ప్రతివారును [illegible] వలెను. ఇట్టి బాధ్యత హిందు [illegible] మహ్లిములకు, సిక్కులకు అంతే [illegible].

[illegible] సమరములలో మొదటి [illegible] మహ్లిములు ప్రధానపాత్ర తీసుకొని కాంగ్రెసు సంస్థను తమ ముఖతః తమ చేతుల మీదుగా నడపించిరి.

ప్రతి గ్రామములోను కాంగ్రెస్ కమిటీల నేర్పరచి ప్రతిరైతును కలసికొని అతని యిబ్బందులు తెలసికొని, ప్రజాక్షేమ విషయములలో వారితో సంప్రతించి, హిందువులు, మహమ్మదీయులు ఎల్లరుగల ఒకగొప్ప ప్రజాస్వామికసంస్థను ఏర్పాటు చేయవలెను.

## నెల్లూరు కోవూరు తాలూకా గ్రామాధికార్లకు

డెల్టా తాలూకాలవారు జిల్లా గ్రామోద్యోగ సంఘం స్థాపించు విషయంలో ఏమీ జోక్యం కల్పించుకోవడం లేదు.

జిల్లాసంఘస్థాపనకు ఆలోచనసభ జరుపుటకు పైరెండు తాలూకాలవారు ప్రయత్నించి తేదీ-స్థలం, నిర్ణయించి అన్ని తాలూకాసంఘాలకు తమ ప్రతినిధులను పంపవలసినదిగా తెలియజేయ ప్రార్థన.

యన్. రాజారావు

కందుకూరు సెక్రటరి.

## జమీందారు ఏజెంటు శిక్షింపబడుట.

సింగ్‌భమ్ శాసనసభానియోజక వర్గానికి ధాల్‌భం జమీందారును, కాంగ్రెసుపక్షమున ప్రజాత భిట్టాశాలిగారును పోటీచేసిరి. బట్టాశాలిగారి ప్రచారకుడు పటేల్ గారిని జమీందారు నౌకరి కొట్టినందులకై 4 నెలలు శిక్ష, రు 25 లు జుల్మానా విధించబడిరి.

## సారాయి త్రాగము; 200 మంది ప్రమాణము.

ధర్మపురపు మునిసిపాలిటీలో పెంట యెత్తువారును పాకీపని చేయువారును 200 మంది 23 తేది దేవాలయము ముందర సమావేశమై ఇకమీద ఎన్నడును కల్లు త్రాగమని ప్రమాణములు చేసిరట. మద్రాసులో కాంగ్రెసువారు మంత్రిపదవులను స్వీకరించుటవలన వారికి కల్గిన సంతోషముచే యీ ప్రతిజ్ఞ చేసిరట.


ఆంధ్ర తమిళ లోకము నానందపరవశము జేయు

# లక్ష్మీ సినిటోను వారి

అద్భుతానంద పూరితమైన పౌరాణిక చిత్రద్వయము

| రాధాకృష్ణ (తెలుగు) | శ్యామసుందర్ (అరవము) |
| --- | --- |

ఒకేసారి వెల్వడగలవు

ఆంధ్ర షేక్స్పియర్ మహాకవి పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారి నాటకానుసరణము

శ్రీ కృష్ణ భగవానుని లీలా వినోదములచే ముల్లోకములును పవిత్రమైనవికదా! అట్టి శ్రీ కృష్ణభగవానుని ప్రేమలీలా విహార వీచికల మూలాను భాగ్యమాంధ్ర తమిళలోకమునకు పౌరాణిక చిత్రరత్నద్వయము వలన లభ్యము కానున్నది. ఈ రెండుచిత్రములలో, ఆంధ్ర తమిళ రాష్ట్రములలోని ప్రతిభావంతులగు నటీనటులు పాల్గొనుచున్నారు. రాధాకృష్ణులు పవిత్ర ప్రేమ రసామృతమును గ్రోలి ధన్యత గాంచుడు.

| కావలెను. | పెట్టుబడిదారులకు |
| --- | --- |
| తెలుగుటాకీకి నట నటీమణులు కావలెను. ఫోటోలతో దరఖాస్తులను పంపుడు. స్వయముగవచ్చి సంభాషించిన మిరప నెన్నుకొనుటకై అనుకూలమురైన కేంద్రస్థలములలో దగు ఏర్పాట్లుచేగావింపబడుచున్నవి. | విశేష ధనార్జనకొక యమూల్య అవకాశము. వాటా 1-కి రు. 10-0-0 లు మాత్రమే. ప్రాస్పెక్టసుకు, వివరములకు ఈక్రింది విధముగా వ్రాయుడు. సురక్షితము! సుస్థిరము!! సులభ్యము!!! |

Lakshmi Cinetone Ltd.,

146, Broadway, MADRAS.


1938 ఏప్రెలు 1వ తేదినుండి భూమిశిస్తు 100 కి 50 వంతులు తగ్గించవలెననియు పశువుల మేత పన్ను పూర్తిగ తొలగించవలెననియు, అస్సాం అసెంబ్లీసభ్యుడు రాజేంద్రప్రసాద్ బాయవ గారు తీర్మానముపంపిరి. గవర్నమెంటుప్లీడరు, మొహాదార్లు ఏఎన్నికలలో పోటీచేయకూడదని కూడ కోరుచున్నాడు.

## డిటినెన్యూ దిన విషయాలు ప్రకటించరాదు

కలకత్తా పత్రికలలో జేసిలోనుకూడ 1938 మే ప్రకటన ప్రకారము డిటినెన్యూ దిన సమాచారములు ప్రకటించకూడదని ప్రభుత్వము వారు నిషేధించిరి.

## రైతుదండు

విశాఖపట్టణ జిల్లా సంచారముగింపు

ఆంధ్రరాష్ట్రరైతురక్షణదళము విశాఖపట్టణ జిల్లాసంచారము పూర్తి అయినది 23 తేదీకి. మొత్తం మీద రైతులందరు ఉత్సాహముగ యాత్రలో పాల్గొని యాత్రను జయప్రద మొనర్చినారు. యాత్రమార్గమున వివిధతాలూకాలలో రైతుప్రబోధము జరిగి రైతుసంఘాలను స్థాపించుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. ఇచ్ఛాపురం రైతుసేవకులందరు సోంపేటలో కూడి రైతుసంఘ ప్రచారపు ఏర్పాటులను చేయుచున్నారు. అన్ని ప్రదేశాలలోనూ రైతులు సభలకు ఉత్సాహముతో విచ్చేసిరి. యథోచితముగ రైతురక్షణ నిధికి విరాళములుకూడ యొసగిరి.

23 వ తేదీ రాత్రికి రైతుయాత్రాదళము తూర్పుగోదావరి జిల్లా తుని విచ్చేసినారు. రాష్ట్రరైతుసంఘ కార్యదర్శి చలసాని వాసుదేవరావు గారు బెజవాడనుంచి వచ్చి దళములో చేరినారు. తూర్పుగోదావరి రైతుసంఘ కార్యదర్శి కొప్రపాటి పట్టాభిరామయ్య, నండూరి ప్రసాదరావు, వెమమత్స సూర్యనారాయణ, కెన్నేటి సత్యనారాయణ, దాను, మారెనసుబ్బారావు, గార్లు మొదలగు పెక్కుమంది రైతుదండుతో చేరిరి. 24 వ తేదీ తుని గ్రామములో తుని తాలూకా రైతు మహాసభ శ్రీ వెమమత్స సత్యనారాయణగారి అధ్యక్షతను జరిపిరి. ఆంధ్రరాష్ట్రరైతు సంఘము యాత్రాదళమునకు తునివారలు, తదితర గ్రామ రైతులు ఘనమగు స్వాగతమొసగిరి. తాలూకా రైతుమహాసభలో రైతులు శ్రద్ధతో పాల్గొనిరి. రైతురక్షణనిధికి విరాళములు దనూలయినవి. మహాసభ జయప్రదముగ జరిగినది. 24 వ తేది రాత్రి విశ్రాంతితీసికొని 25 వ తేది బయలుదేరి తేటగుంటమీదుగ అన్నవరం చేరిరి.

— మ. చంద్రశేఖరరావు

## దివి తా॥ రైతుసంఘము.

కృష్ణా యూనుబ్యాంకి కెనాలు రైతుసంఘ సభ్యులు 25—7—1937 తేది చల్లపల్లి గ్రామంలో సమావేశమై సర్వా వెంకట సూర్యనారాయణ గారిని అధ్యక్షులుగను, కావూరి కోదండ రామయ్యగారిని ప్రధాన కార్యదర్శిగను, కర్రా వెంకటేశ్వరరావుగారిని సహాయకార్యదర్శిగను ఎన్నుకొనిరి. దివితాలూకా గ్రామాదులలో తాలూకా రైతుసంఘమువారితో కలిసి సంచారముచేసి క్రొత్తఆయకట్టు యిబ్బందులను తెలుసుకొని వాటిని నివారింపించుటకును, రైతుసంఘనిధికి కావలసిన ధనము సమకూర్చుటనుగురించి కొందరు సభ్యులు ప్రత్యేకశ్రద్ధతో పనిచేయుటలను తీర్మానించిరి.

కావూరి కోదండరామయ్య,

—ప్రధాన కార్యదర్శి.


Printer, Publisher and Editor—N. V. Rama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk, Nellore.